సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 4 జనవరి 2024 : పేజీలు 11

## అభివృద్ధి పనులు
# పూర్తి చేయాలి

### సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్‌లోని చుట్టాల బస్తీ, నల్లగుట్ట, వార్డ్ ఆఫీస్, జె లైన్, ఎఫ్ లైన్, సి లైన్ తదితర ప్రాంతాలలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జె లైన్‌లో కలుషిత నీరు మిగతా 2లో



## పేదలకు ప్రజలకు
# అండగా ఉంటా


### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : పేద ప్రజల వెన్నంటే ఉంటానాని వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృాషి చేస్తున్నానని, అందరి సహకారంతో అభివృాఎద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి శుభాకాంక్షలు తెలియజేయగా, మరికొందరూ శుభ కార్యాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేశారు.



## ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్
# డాక్టర్ గురవారెడ్డికి పితృవియోగం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నివుణులు డాక్టర్ గురవారెడ్డి తండ్రి అన్నపరెడ్డి సత్యనారాయణ రెడ్డి (90) సంవత్సరాలు బుధవారం సాయంత్రం వృాఎద్ధాప్యంతో మృాఎతిచెందారు. 1933లో తుమ్మల చెరువు, పల్నాడు గ్రామంలో జన్మించిన ఆయనకు రాజ్యలక్ష్మితో వివాహమైంది. కీటకాల శాస్త్రవేత్తగా పేరుగాంచారు. ఆయనకు ముగ్గురు కుమారులు గురవారెడ్డి, హరిప్రసాద్రెడ్డి, నర్సింహారెడ్డి. చదువుకి అంకితంగా తన మరణానంతరం తన దేహాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగపడాలన్న తండ్రి కోరిక మేరకు ఉస్మానియా హాస్పత్రికి మా తండ్రి దేహాన్ని ఇస్తున్నట్లు డాక్టర్ గురవారెడ్డి తెలిపారు. మా నాన్న గారే మా అందరికి ఆదర్శం. అందర్ని తారతమ్యం లేకుండా సమానంగా గౌరవించే మానవత్వాన్ని ఆయన దగ్గరనుంచే నేర్చుకున్నాం అని తెలిపారు.

# ఆదర్శనీయం సావిత్రిబాయి పూలే సేవలు

### హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్ మేజర్ న్యూస్: సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శనీయమని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం సావిత్రీ బాయి జయంతి సందర్భంగా హయత్ నగర్ లోని ఫూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే, అతని భార్య సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్తలుగా కొనియాడారు. మహిళలకు విద్యా చెపించాలన్న గొప్ప ఆశయంతో, జ్యోతిబాపూలే తన భార్యను ఆనాడే దేశంలోనే మొత్తం మొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని . 200 ఏళ్ల క్రితమే మహిళల్లో చైతన్య నింపేందుకు సావిత్రిబాయి కృాషి చేశారన్నారు. ఇప్పటికి కొన్ని దేశాలలో మిగతా 2లో

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**మొదటి పేజీ తరువాయి :** సరఫరా అవుతుందని స్థానిక మహిళలు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకు రాగా, సమస్య పరిష్కారం కోసం నూతన సీవరేజ్, వాటర్ పైప్ లైన్ పనులను మంజూరు చేసినట్లు చెప్పారు. 2,3 రోజులలో పనులను ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. పలు రోడ్లలో సీవరేజ్ నుండి ఓవర్ ఫ్లో అయి మురుగునీరంతా రోడ్లపై ప్రవహిస్తుందని, దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలపగా, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సి లైన్‌లో నూతనంగా సీవరేజ్ లైన్ ఏర్పాటు చేశారని, కానీ మ్యాన్ హోల్స్ నిర్మాణాన్ని అసంపూర్తిగా చేశారని మంత్రికి స్థానికులు విన్నవించగా, వెంటనే నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిసి శంకరయ్యను ఆయన ఆదేశించారు. అదేవిధంగా నూతనంగా మంజూరైన పనులను కూడా వెంటనే చేపట్టే విధంగా అవసరమైన చర్యలను తీసుకోవాలని చెప్పారు.

**లబ్ధిదారుల ఎంపికపై అయోమయం.. .తలసాని :** ప్రజాపాలన కార్యక్రమం క్రింద 6 పథకాల కోసం ధరఖాస్తు చేసుకొనే వారిలో అర్హులను ఎప్పటి లోగా ఎంపిక చేస్తారనే విషయంలో సరైన స్పష్టత లేకపోవడం వలన ప్రజలు అయోమయానికి గురికావాల్సి వస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన రాంగోపాల్ డివిజన్ పర్యటనలో భాగంగా చుట్టాల బస్తీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. దరఖాస్తులకు సంబంధించి కేంద్రంలోని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ లోగా అర్హులైన



ప్రజలను దరఖాస్తు చేసుకోమని చెప్పిందే తప్ప, ఎప్పటిలోగా అర్హులను ఎంపిక చేస్తామనే విషయాన్ని ప్రకటించలేదని అన్నారు. కేంద్రంలోని అధికారులను కూడా ఇదే విషయాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించగా, తమకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా లబ్ధిదారులను ఎప్పటి లోగా ఎంపిక చేస్తారనే విషయంపై స్పష్టమైన ప్రకటన చేసి ప్రజలలో ఉన్న అయోమయాన్ని తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి శంకరయ్య, మాజీ కార్పొరేటర్‌లు అత్తిలి అరుణ గౌడ్, కిరణ్మయి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, వాటర్ వర్క్స్ డిజిఎం శశాంక్, సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, అరుణ్ భట్, సతీష్, గణేష్, నిర్మల, సత్యనారాయణ, ఆర్ సత్యనారాయణ, రాజేష్ తదితరులు ఉన్నారు.

## పటిష్ఠమైన సంక్షేమ సంఘాలతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : పటిష్టమైన సంక్షేమ సంఘాలతోనే అభివృాఎద్ధి సాధ్యమవుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్వర్యంలో రావి నారాయణరెడ్డి నగర్ (తూర్పు) వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ సంక్షేమ సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవ ఎన్నిక అనేది అరుదు అని, కాలనీ అభివృాఎద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని అన్నారు. రావి నారాయణరెడ్డి నగర్ (తూర్పు) వెల్ఫేర్ అసోసియేషన్ అభివృాఎద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతనంగా కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.నారాయణ, ప్రధాన కార్యదర్శి




వి. హన్మంత్ నాయక్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో దూర విద్య ఒక ముఖ్యమైన అంశంగా మారింది

### ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ఉన్నత విద్యలో దూర విద్య ఒక ముఖ్యమైన అంశం గా మారిందని, దూరవిద్యా కోర్సుల ద్వారా అందజేస్తున్న వివిధ ప్రయోజనాల కారణంగా ఇప్పుడు చాలా మంది ప్రజలు సాంప్రదాయ అభ్యాస పద్ధతుల కంటే దూర విద్యను ఇష్టపడుతున్నారని, వయస్సుతో సంబంధం లేకుండా విద్యను కొనసాగించడంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ సాయి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ చదువు జీవితంలోని అజ్ఞానాన్ని తొలగిస్తుందని, వయస్సుతో సంబంధం లేకుండా విద్యను కొనసాగి ంచడంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సంస్థ నిర్వాహకులు బెజగం వేణుగోపాల్, ఉద్యోగులు లత, భార్గవ్, రాజు, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై పరిశోధనలకు అమెరికా పయనం

**విమానాశ్రయంలో కుమారునికి వీడ్కోలు పలికిన నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు షేక్ జలీల్.**

**ఉన్నత చదువులకై అమెరికా వెళుతున్నట్లు తెలిపిన షేక్ ఉమర్ ఫరూక్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించకుండా పోషక విలువ కలిగిన, ఆరోగ్యమైన పంటలు పండించడంపై పరిశోధనలకు గాను అమెరికా వెళుతున్నట్లు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తనయుడు ఉమర్ ఫరూక్ తెలిపారు. బుధవారం హైదరాబాదులోని శంషాబాద్ విమానాశ్రయంలో తనయుడు ఉమర్ ఫరూక్ కు తండ్రి షేక్ జలీల్ వీడ్కోలు చెప్పారు. అనంతరం అధ్యక్షులు షేక్ జలీల్ మాట్లాడుతూ... ఒక్క నీటి చుక్క కూడా వృాఎధా కాకుండా, వ్యవసాయ చేసేందుకు బిందు సేద్యం, నాణ్యమైన వ్యవసాయ పద్ధతులతో పాటు, నాణ్యమైన పంటలు పండించడంపై అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. అక్కడ నేర్చుకున్న వ్యవసాయ విజ్ఞానాన్ని మన రాష్ట్రంలో రైతులకు అందుబాటులోకి తెచ్చి వ్యవసాయాన్ని పండగల మారుస్తానని జలీల్ వెల్లడించారు.

## ఆదర్శనీయం సావిత్రిబాయి పూలే సేవలు

**మొదటి పేజీ తరువాయి :** తాలిబాన్లు స్త్రీ విద్యను వ్యతిరేకిస్తున్నారని, కానీ ఆనాడే మహిళలను అక్షరాసులను చేసి సంఘ సంస్కరణను సావిత్రిబాయి పూలే పాటు పడ్డారని తెలిపారు. పూలే దంపతుల కీర్తి శాశ్వతంగా నిలిచి ఉంటుందన్నారు. పూలే దంపతుల సామాజిక సేవ సేవాతత్పరత ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం కావాలని పిలుపునిచ్చారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న భారతరత్న బాబా సాయి అంబేద్కర్ సమసమాజం కోసం పాటుపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఎర్ర రవీందర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, నాయకులు గంగాని శ్రీను, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ గౌడవెల్లిలోని రామ్ రెడ్డి గార్డెన్స్ లో దుందిగల్ నివాసులు కుమ్మరి నాగరాజు కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వస్త్రాలంకరణ వేడుకకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం మేడ్చల్ లోని జంగ లక్ష్మయ్య గార్డెన్స్ లో దుందిగల్ నివాసులు నక్క లక్ష్మినారాయణ గౌడ్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బొట్టు విష్ణు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ భవన్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ని కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్టు విష్ణు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంచి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్రబాబు నాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శ్రీ రామోజు శివకుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, కూకట్ పల్లి డివిజన్ టిడిపి కాంటెస్టెంట్ కార్పొరేటర్, కూకట్ పల్లి డివిజన్ టీడీపీ ఇంచార్జి శ్రీరామోజు శివ కుమార్ ఆయనను మర్యాదపూర్కు కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాగావళి ఎక్స్‌ప్రెస్ తెలంగాణ క్యాలండర్ ఆవిష్కరణ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాలలో విశేష ప్రాచుర్యం పొందుతున్న నాగావళి ఎక్స్ప్రెస్ తెలుగు దినపత్రిక తెలంగాణ విభాగ ప్రత్యేక క్యాలండర్ను మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య బుధవారం ఆవిష్కరించారు. బంజారా హిల్స్లోగల మాలమహానాడు జాతీయ కార్యాలయంలో ఆయన మాలమహానాడు నాయకులతో కలిసి 2024 సంవత్సర క్యాలండర్ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు అవసరమయ్యే సమాచారాన్ని సమగ్రంగా అందించడంలో నాగావళి ఎక్స్ప్రెస్ ప్రశంసాపూర్వకంగా పనిచేస్తోందని కొనియాడారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రత్యేక ప్రచురణ కేంద్రాలను ఏర్పాటుచేయాలని అభిలషించారు. ఈ సందర్భంగా పత్రిక ఎడిటర్ సత్యనారాయణ పాణిగ్రాహి ఓ పాత్రికేయునిగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో పనిచేసిన అనుభవశాలి అని క్యాలండర్ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. పత్రికా సిబ్బందిని కూడా ఆయన అభినందించారు. ఈ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మన్నె శ్రీధర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనంద్ రావు, గ్రేటర్ సిటీ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ గూగుల్ కళ్యాణ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదర్శ్, మోరియా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కడారం వినయ్ కుమార్, ఖైరతాబాద్ నియోజకవర్గ మాలమహానాడు సంఘ అధ్యక్షులు బూరుగు రమేష్, సంఘ నాయకులురామాం జనేయులు, బ్రహ్మానంద స్వామి, జగదీష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రేటర్ సిటీలో మాల మహానాడు కార్యక్రమాలను నిర్వహించడంలో చురుకైన, సమర్ధవంతమైన పాత్ర పోషిస్తున్న గ్రేటర్ సిటీ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ నాగావళి క్యాలండర్ విషయంలో కూడా తన వంతు సహకారాన్ని అందించినందుకు పత్రిక తరువున ఎడిటర్ సత్యనారాయణ పాణిగ్రాహి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దరఖాస్తుల గడువు పెంచకుంటే అభయ హస్తం భస్మాసుర హస్తంగా మారుతుంది

## కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించాలని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం హిమాయత్ నగర్ లోని విటల్వాడి బస్తీలో ఉన్న ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రానికి దరఖాస్తులతో వెల్లువలా వస్తున్న ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గత నెల 28న ప్రారంభించిన ప్రజా పాలన ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈనెల ఆరో తేదీన ముగియనున్నది. ఈ పది రోజుల్లో 31,1 తేదీలలో ప్రజా పాలన కేంద్రాలకు సెలవులు ప్రకటించడమైనది. కానీ ప్రారంభ దినాల్లో వినతి పత్రాలు అందక, స్థానిక ప్రాంతంలో ప్రజలు లేక,అధికారులు అందుబాటులో లేక, మీసేవ కేంద్రాల వద్ద రద్దీల కారణాలతో అనేకమంది ఆశావాదులు తమ దరఖాస్తుల అందజేతలో ఆలస్యమైనారు. కనుక సెలవు దినాలను కలుపుకొని ,మరికొన్ని రోజులు ప్రజా పాలన కేంద్రాలను కొనసాగిస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని వెల్లడించారు. గడువు ముగియనున్నదన్న ఆందోళనలో , కేంద్రాల వద్ద పోటెత్తుతున్న ప్రజలతో ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. గడువు పెంచని ఎడల అభయ హస్తం కాస్త ... కాంగ్రెస్ పార్టీకి బస్మాసుర హస్తంగా మారనున్నదని కార్పొరేటర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు



# ఉపముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అర్చక జేఏసీ

## అర్చక ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలంటూ వినతి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రఉపముఖ్యమంత్ర బట్టి విక్రమార్కని తన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అర్చక జేఏసీ నాయకులు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రిని శాలువతో సత్కరించి పూల బొకేలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగుల సమస్యలపై దృష్టిటి సారించి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, అదనపు కమిషనర్ శ్రీమతి కూరాకుల జ్యోతి, నాచారం గుట్ట దేవాలయ ఈ.వో. అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ, జే.ఏ.సీ. అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచారి, అర్చక అధ్యక్షులు చింతపట్ల బద్రీనాథ్, పరాశరం రవీంద్ర చారి, చంద్రశేఖర్ శర్మ, గ్రేటర్ అధ్యక్షులు బండారి జగపతి, సురేష్, గణేష్ చింతపట్ల రంగాచార్యులు శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి

## పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ పిలుపును ఇచ్చారు. బుధవారం నాడు మేడిగా శ్రీధర్ శనిగారపు స్వామి ఆధ్వర్యంలో, పూలే యువజన సంఘం ఓబీసీ పీవుల్స్ ఫెడరేషన్ సంయుక్తంగా సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే గ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన కేంద్ర మాజీ మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే సూచనల మేరకు మహిళలకు విద్యను అందించడంలో, అనాధలకు సేవ చేయడంలో, ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ అందించడంలో సేవలందించడమే కాకుండా అన్ని వర్గాల మహిళలకు విద్యా దానం చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముద్దగొని లక్ష్మి ప్రసన్న, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్ర బోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్ రెడ్డి, ప్రముఖ దళిత నాయకుడు జోగు రాములు, బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ కొరకు పోరాటం చేస్తున్న పంజాల జైహింద్ గౌడ్, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చామకూర రాజు, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కేవీ గౌడ్, ముద్దగొని జగన్మోహన్ గౌడ్, బీఎస్పీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సాయిరాం ముదిరాజ్, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఘోర శ్యాంసుందర్ గౌడ్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కవులే జగన్నాథం, విశ్వకర్మ మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు సావిత్రి, ఉపేంద్ర యాదవ్, కదిరే కృష్ణ, వాసుకే యాదవ్, మిద్దెల మల్లేష్ గౌడ్, డాక్టర్ అశోక్, పాల్వాయి వేణు లతోపాటు వివిధ బీసీ సంఘాల, దళిత సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



# మహిళలను గౌరవిస్తేనే శాంతి - సీతక్క

ముషీరాబాద్/ రవీందభ్రారతి మేజర్ న్యూస్ : మహిళలను గౌరవించే సమాజం కుటుంబము శాంతి తో వర్ధిల్లుతుందనీ మంత్రి సీతక్క పేర్కొన్నారు.కేబినెట్ లో చర్చకు పెట్టి సావిత్రిబాయి పూలే జయంతిని టీచర్స్ డే గా జరిపేందుకు కృషి చేస్తా అన్నారు.సమాజాన్ని సంస్క రించేది చదువేనని అన్నారు.తాను నిరంతర విద్యార్థిని అన్నారు.సమాజాన్ని చదవాలని విజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు సావిత్రిబాయి పూలే 193 జయంతిని రవీంద్ర భారతిలో నిర్వహించారువేడుకల చైర్మన్ మనిమంజరితో బాటు బీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.ఈ స్ఫూర్తి నీ ఆచరణలో పెట్టాలని మంత్రి సీతక్క కోరారు.ఆత్మ గౌరవం తో మహిళలు హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.సమాజం పట్ల అవగాహన వుండాలని అన్నారు.జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు.సమాజం కోసం జీవించేవారు చరిత్రను సృష్టిస్తా రని అన్నారు.2700మంది దరఖాస్తు చేసుకుంటే ప్రతిభావంతులైన మహిళలను గుర్తించి సావిత్రిబాయి పూలే పురస్కారాలను ఈ కార్యక్రమం లో ప్రదానం చేశామన్నారు.బీసీ నేత కుందారపు గణేశా చారి బీసీ నేతలు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే 193వ జయంతి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సందర్భంగా ఛత్రినాకలోని మిత్ర యువజన సంఘం మహిళ విభాగం విభాగం ప్రతినిదుల అధ్వర్యంలో సావిత్రీబాయి పూలే 193వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్.శైలజ మాట్లాడుతూ కుల వివక్షతకు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, ప్రతినిదులు సి.రఘు, కే.రాఘవేందర్, బి.వెంకటేష్, మహిళా ప్రతినిదులు కే.కల్పన, మహేశ్వరి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.అనంతరం స్థానిక విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు

# ‘బీసీ కులగణన జరగాలి’

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ఃరవీంద్రభారతిలో సావిత్రీబాయి పూలే జయంతి సభ జరిగింది.సావిత్రిబాయి పూలే ఫౌండేషన్,డీఎన్టీ సంఘాలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బీసీ కుల గణన జరగాలని, బీసీ లకు బీసీ మహిళలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని బీసీ నేతలు కోరారు. సావిత్రీబాయిపూలే స్ఫూర్తిని వక్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆళ్ళరామకృష్ణ(తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 బీసీ కులాలపోరాటసమితి, అధ్యక్షులు),ఎంబీసీ కార్పొరేషన్ పూర్వ ఛైర్మెన్ తాడూరి శ్రీనివాస్,బెల్లం మాధవి, నాగపరిమళ,పరమేశ్వరి,కుందారం గణేషాచారి,బీసీ కుల సంఘాలనేతలు పాల్గొన్నారు.మీనగ గోపిబోయ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పలువురు బీసీ మహిళానేతలకు సావిత్రీబాయి స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేసారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL MALKAJGIRI DISTRICT: AT : L.B.NAGAR**
**O.S.No. 828 of 2023**

Between :
Mareddy Rama Reddy & others ..Plaintiffs
And
The Tahsildar, Ghatkesar Mandal, Medchal Malkajgiri District, & others ..Defendants

To
All Concerned,

Take notice that the plaintiffs filed the above suit for declaration as legal heirs of the deceased Mareddy Bharathi W/o. Mareddy Rama Reddy who died on 13-07-2021. The above suit is posted to 22-01-2024. If any person having any objection in respect of the claim made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

**SCHEDULE "A" PROPERTY**

All that the bearing No.65, in Sy.No.1 admeasuring 200 Sq.Yards or equivalent to 167.2 sq.mtres, Situated at Hanman Nagar colony, Ismailkhanguda Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, is bounded by, North: Plot No.66; South: Plot No.64; East: Plot No.78 and West: 25' wide road

**SCHEDULE "B" PROPERTY**

All that the bearing plot No(s). 177 in Sy.No.306, 307, 308, 309, 310, 311, 312, 313 & 314 (Palm Medadows Layout) admeasuring 200 Sq.yards or 167.22 Sq.meters Situated at Mansanpally Village & Grampanchayat, Maheshwaram Mandal, Ranga Reddy District, is bounded by, North: Plot No.164; South: 33'-00 Wide Road; East: Plot No.176 and West: Plot No.178.

// BY ORDER OF THE COURT //
**P.RAJAVARDHAN REDDY,**
Advocate,
H.No.6-14/A Venus Heights Flat No.402, Road No.5 Bhavani nagar, Dilsukhnagar, Hyderabad.
Mobile No.9849500457
Counsel for the Plaintiffs

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

● మహిళలు చదువుకు స్ఫూర్తి దాత సావిత్రిబాయి పూలే ● సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి
● జనసేన సీనియర్ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్




కె పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కె పి హెచ్ బీ కాలని 5 వ ఫేస్ పార్టీ కార్యాలయం వద్ద చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రేమ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త అని, ఉపాధ్యాయిని రచయిత్ర అని, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృాఎషి చేశారని, కుల మత భేదాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బతికారని, పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని, నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేశారని, భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, స్త్రీల అభివృాఎద్ధి కోసం విద్యాభివృాఎద్ధి కోసం అహర్నిశలు కృాఎషి చేశారని, స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించారని, మహిళా హక్కులే మానవ హక్కుల నీ తొలిసారిగా నినదించిన సావిత్రిబాయి పూలే సతిసహగమనాన్ని కి వ్యతిరేకంగా వితంతువు పునర్వివాహ కొరకు అసమాన బ్రాహ్మణిజం వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపారని, గర్భవతులైన వారికి పురుడు పోసి వారి కళ్ళల్లో వెలుగు చూశారని, వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అని కొనియాడారు. ఈ కార్యక్రమములో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హేమావతినగర్‌లో పర్యటన

ప్రజల సమస్యలకు పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. బస్తీ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానానికి అవసరమైన చర్యలను వెంటనే ప్రారంభించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వాటర్‌వర్క్స్, పోలీసు శాఖ అధికారులతో కలిసి బుధవారం డివిజన్ పరిధిలోని హెమావతినగర్‌లో కిషన్ రెడ్డి పర్యటించారు. స్థానిక ప్రజలతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్ధరాత్రి నీటి సరఫరా అలాగే రాత్రి సమయాల్లో పోకరిల బెడద, స్ట్రీట్ లైట్స్ , సివరేజ్ సమస్యలను ప్రజలు కేంద్రమంత్రి దృష్టికి తీసుకవచ్చారు. నీటి సరఫరాలో సమయ మార్పు, సివరేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జలమండలి శాఖ జీఎం హరిశంకర్‌ను అలాగే సీసీ కెమరాల మరమత్తులు , అవసరమైన చోట కొత్త సీసి కెమరాలు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో పెట్రోలింగ్ పెంచాలని సనత్‌నగర్ సీఐ బాలరాజును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ నగర అధ్యక్ష్యులు గౌతం రావు, ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి ప్రేంకుమార్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కన్వీనర్ కుంబాల గంగరాజు, వాటర్‌వర్క్స్ డీజీఎం వాహబ్, మేనేజర్ శ్రీనివాస్, సెక్టార్ ఎస్సై కృష్ణా గౌడ్, ఎర్రగడ్డ అధ్యక్ష్యులు రాజేష్ , రహ్మత్‌నగర్ అధ్యక్ష్యులు కనక రాజు, బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మహిళా యూనివర్సిటీకి సావిత్రిబాయి పూలే పేరు పెట్టాలి

● ప్రొఫెసర్ కంచ ఐలయ్య ● నిజాం కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ మహిళా యూనివర్సిటీ కి సావిత్రిబాయి పూలే మహిళా యూనివర్సిటీగా పేరు పెట్టాలని ప్రముఖ సామాజిక వేత్త ప్రొఫెసర్ కంచ ఐలయ్య పేర్కొన్నారు. నిజాం కళాశాలలో బుధవారం బిసి సెల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .బీమా అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ... మహిళా యూనివర్సిటీ కి సావిత్రిబాయి పూలే పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ విద్యార్థినీ, విద్యార్థులు సోషల్ మీడియాను ఉపయోగించుకొని ప్రచార కార్యక్రమం చేపట్టాలన్నారు. అజ్ఞాన అంధకారాలను, అణచివేతను ఎదుర్కొని అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యను అందించడమే కాకుండా ఎంతో సేవ చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థులు సమాజం కోసం ముందుకు సాగాలని కోరారు. అకాడమిక్ పుస్తకాలతో పాటు మహనీయుల జీవిత చరిత్రను, గులాంగిరి వంటి సామాజిక అంశాలతో కూడిన పుస్తకాలను చదవాలని విద్యార్థులను కోరారు . తల్లిదండ్రులు కష్టపడి శ్రమిస్తున్నప్పుడు విద్యార్థులు కూడా ప్రతిరోజు గంటల తరబడి పుస్తకాలను చదవాలని సూచించారు. అప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణిస్తారని ప్రొఫెసర్ కంచ ఐలయ్య తెలిపారు. రానున్న రోజుల్లో ఆంగ్లమే మాతృాఎభాషగా మారాల్సిన



అవసరం ఉందన్నారు. నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. బీమా మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు శ్రమించాలని కోరారు. సమయాన్ని వృాఎధా చేయకుండా విజ్ఞానాన్ని సంపా దించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి .ఉపేందర్ రెడ్డి, బిసి సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ మోహన్ రెడ్డి, పిఆర్ఓ డాక్టర్ సిహెచ్ పరం దా ములు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.



మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, స్వర్ణ రాజ్ లు ఆయన నివాసంలో కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు , మహిళా సోదరీమణులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాల పనులు వెంటనే చేపట్టాలి

ఎమ్మెల్యే లాస్యానందిత



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్యనందిత బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ తో భేటీ అయ్యారు. అనేక ప్రజా సమస్యలపై సీఈఓతో చర్చించారు. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఈఓ మధుకర్ నాయక్.. సత్వర చర్యలు తీసుకుని.. ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన జిల్లా కాంగ్రెస్ నేతలు



కాప్రా, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును బుధవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఉప్పల్, కూకట్పల్లి నియోజకవర్గాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యేలు మందుముల పరమేశ్వర్రెడ్డి, బండి రమేష్, టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతిరెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, తదితరులున్నారు.

# ఉపముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మాల మహానాడు జేఏసీ నేతలు

మాలల సంక్షేమం కొరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై వినతి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జేఏసీ నాయకులు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మాలలకు అండగా నిలవాలని కోరారు. అనంతరం జేఏసీ నాయకులు శాలువాతో సత్కరించి, పూల బొకేలను అందజేశారు. మాలల కోసం చేపట్టవలసిన అభివృాఎద్ధి మరియు పథకాలకు సంబంధించిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఎం వినోద్ కుమార్ , వర్కింగ్ చైర్మన్లు తాళ్లపల్లి రవి నాను , వైస్ చైర్మన్లు మద్దెల ప్రభాకర్ ,అనిల్ నరసింహ, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం: లాస్యనందిత

▶▶ 5వ వార్డు, 150వ డివిజన్ లో ప్రజాపాలన కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే లాస్యనందిత ▶▶ అర్హులందరికీ పథకాలు అందేలా కృషి: ఎమ్మెల్యే లాస్యనందిత





సికింద్రాబాద్ మేజర్ న్యూస్; అర్హులైన ప్రజలంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లాస్యనందిత కోరారు. ఆరుగ్యారెంటీలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 5వ వార్డు, 150వ డివిజన్ లలో ఎమ్మెల్యే లాస్యనందిత పర్యటించారు. ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని.. అక్కడి ప్రజలతో మాట్లాడారు. దరఖాస్తుఫారం నింపడంలో ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల విద్యుత్, మహాలక్ష్మి పథకంలో నెలకు రూ.2500, రాయితీపై రూ.500లకే గ్యాస్ సిలిండర్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్యనందిత మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. ఆరు గ్యారెంటీలు అర్హులందరికీ చేరవేసేలా తగిన కృషి చేస్తానన్నారు. ఈ ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే లాస్యనందితతో పాటు సీనియర్ నాయకులు పనస సంతోష్, పెంట శ్రీహరి, సతీశ్ గుప్తా, వాజిద్, హరి, హన్మంతరావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అవధి వంటకాలతో అవధి దస్తర్‌ఖాన్ ప్రారంభం

## - నగరంలో నోరూరించే లక్నో రుచులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రత్యేకమైన అవధి వంటకాల రెస్టారెంట్ 'అవధి దస్తర్‌ఖాన్' ను అవధి దస్తర్‌ఖాన్ మేనేజింగ్ పార్టనర్ విజయ్ కుమార్ రెడ్డి టోలీచౌకీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్నోలోని నవాబ్స్, కబాబ్స్ ల్యాండ్ నుంచి నోరూరించే అవధి వంటకాలు హైదరాబాద్‌లోని ఆహార ప్రియులను అలరించడానికి సిద్ధం చేశామన్నారు. 'రాయల్స్' వంటకాలు అని పిలువబడే అవధి వంటకాలను ఉత్తర భారతదేశంలో పూర్వం రాజ కుటుంబాల్లో విస్తృతంగా ఉండేవన్నారు. ఈ వంటలు మధ్య ఆసియా, మధ్యప్రాచ్యం శైలిలో ఉంటాయని తెలిపారు. అవధి వంటకాలలో సుగంధ బిర్యానీలు, జ్యూసీ, రుచికరమైన కబాబ్‌లు, ప్రత్యేక డిజర్ట్‌లు కలవన్నారు. టోలిచౌకిలో ఈ అవధి దస్తర్‌ఖాన్ వంద సీట్లతో, 2700 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో హాయిగా, రుచికరమైన భోజనాన్ని ఆస్వాదించవచ్చని తెలిపారు. బిర్యానీలు, డ్రై ఐటమ్స్, కూరలు, గ్రేవీ ఐటెమ్‌లు, అనేక రకాల రోల్స్‌తో సహా అవధ్ ప్రత్యేక అభిరుచుల పళ్ళెన్ని అందిస్తుందన్నారు.గచ్చిబౌలిలో ఉన్న మా మొదటి అవధి రెస్టారెంట్ టుండే కెబాబి ప్రియులు మా ఆఫర్‌లను ఆస్వాదించడం, మరిన్ని కావాలనుకోవడంతో గొప్ప విజయాన్ని సాధించిందన్నారు. గత రంజాన్ లో టోలిచౌకిలోని మా ఫుడ్ కౌంటర్‌లో మా అంచనాలకు మించి చాలా మంది వచ్చారన్నారు. ఈ జనాదరణ చూసి టోలీచౌకీలో అవధి దస్తర్‌ఖాన్‌ని ప్రారంభించామన్నారు. రుచికరమైన ఉల్టా తవ్వా పరాటా, ప్రసిద్ధ లక్నో స్వీట్ ఫిర్నీని మిస్ కాకూడదన్నారు. మటన్ గెలౌటీ కబాబ్, మటన్ నిహారీ, చికెన్ ఆఫ్ఘానీ, చికెన్ కత్తి కబాబ్ తదితర అవధి దస్తర్‌ఖాన్‌లో ప్రత్యేకంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నోరూరించే అవధిలో ఇవి కొన్ని మాత్రమేనన్నారు. ఈ ప్రత్యేకమైన వంటకాలు అందరి హృ ఎదయాలను దోచుకుంటాయని తెలిపారు. ప్రజలు ఏ రకమైన రెస్టారెంట్‌ను కోరుకుంటున్నారో తెలుసుకోవడానికి చాలా పరిశోధన చేశానన్నారు. ఇక్కడ అందుబాటులో లేని ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశానని తెలిపారు. ఈ ప్రక్రియలో లక్నోకు వెళ్లానని, అక్కడ యాభై ఏళ్ల బ్రాండ్ అయిన టుండే కబాబి వెనుక ఉన్న వ్యక్తులను కలిశానని చెప్పారు. 2020 సెప్టెంబరులో గచ్చిబౌలిలో తుండే కబాబి ఫ్రాంఛైజీని ప్రారంభించామన్నారు. అది భారీ విజయాన్ని సాధించిందన్నారు. తుండే కబాబి తదుపరి ఫ్రాంఛైజీని ఇవ్వడానికి ఇష్టపడలేదని, అందుకే మా రెండో రెస్టారెంట్‌గా అవధి దస్తర్‌ఖాన్ పేరుతో ప్రారంభిస్తున్నామని తెలిపారు. లక్నో, కాన్పూర్ బెల్ట్‌ను అవధ్ అని పిలుస్తారన్నారు. ఈ ఏరియా సంప్రదాయ ఆహారానికి ప్రసిద్ధి చెందిందన్నారు. ఇది అవధ్ నవాబ్ చేత ఒక రాచరిక రాష్ట్రంగా కూడా ఉందన్నారు. దీనిని పాలిస్తూ.. ఆహారాన్ని ఆదరించారని తెలిపారు.అవధి ఆహారం కారంగానూ రుచికరంగానూ ఉంటుందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఐటీ నిపుణులు వలస వస్తున్నారని, వీరి నుంచి ఇలాంటి ఫుడ్‌కు డిమాండ్ ఉండడమే ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయడానికి కారణమన్నారు. చాలా మంది హైదరాబాదీ ముస్లింలు అవధి రెసిపీని ఆదరించారని తెలిపారు. వారికి ప్రామాణికమైన అవధి ఆహారం అందుబాటులో లేదన్నారు. తదుపరి రెస్టారెంట్‌ను నలగండ్లలో పెట్టాలని ప్లాన్ చేస్తున్నామన్నారు. మా సిగ్నేచర్ వంటకం వివిధ మసాలా దినుసులు కలిపి మటన్ ఖీమాతో చేసిన గెలౌటీ కబాబ్ అన్నారు. మటన్ నిహారీ, అనేక కబాబ్‌లు కలవన్నారు. పూర్తి స్థాయిలో అవధి వంటకాలు అందించనున్నామని చెప్పారు. ఇవి స్థానికంగా అందుబాటులో ఉండవన్నారు. అందువల్ల ఆహార ప్రియులు, నాన్-స్పైస్ ఫుడ్ కోసం చూస్తున్న వారు ఇష్టపడతార ని తెలిపారు.

# పంచశీల స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ మహేందర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసా పేట లోని పంచశీల స్కూల్ నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను బుధవారం పాఠశాల అవరణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూసా పేట డివిజన్ కార్పొరేటర్ మహేందర్, మాజీ కార్పొరేటర్ పి. బాబురావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా గోపాల్, మూసా పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నాయకులు కర్క పెంటయ్య, తూము శైలేష్, నపారి చంద్ర శేఖర్, ఖాజా పటేల్, ఉప్పల చంద్ర శేఖర్ గుప్త, చున్ను పాషా, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ ప్రతిభను చాటాలి : ఎమ్మెల్యే కాలేరు



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను చాటాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నల్లకుంట లోని కేర్ మోడల్ హై స్కూల్ లో అటల్ టింకరింగ్ ఈ సైన్స్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించి, వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచే చక్కని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ ఆవుల పద్మకి కాలేరు వెంకటేష్ అభినందనలు తెలియచేసారు.

# మంత్రి డి.శ్రీధర్‌బాబును కలిసి నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీూ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలోనున్న నాయీూ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను నూతన రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకుని తమ సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్ర నాయీూ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్‌నాయీూ ప్రత్యేకంగా బుధవారం రాష్ట్ర ఐ.టి.శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబునుకల్సి వినతిపత్రం అంద జేశారు. రాష్ట్ర మంత్రినికల్సిన వారిలో కోడిచర్ల రమేష్ శివ కాంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీప్ దాస్ మున్షిని కలిసిన బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి ని బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ వ్యవ హారాలపై సుదీర్ఘంగా చర్చించారు. కూకట్ పల్లి నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో జరిగిన తీరును ఆమె బండి రమేష్ ను అడిగి తెలుసుకున్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి

## మాజీ మంత్రి కృష్ణా యాదవ్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి సి.కృష్ణా యాదవ్ అధికారులను కోరారు. బుధవారం అంబర్పేట్ డివిజన్లోని న్యూ పటేల్ నగర్ కమిటీ హాల్ , రఘునాథ్ కమిటీ హాల్లో ఏర్పాటు చేయబడ్డ ప్రజాపాలన కేంద్రాలను సందర్శించిన మాజీ రాష్ట్ర మంత్రివర్యులు సి కృష్ణ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే ధరకాస్తులను తీసుకునే క్రమంలో వాటిని పరిశీలించి, తీసుకోవాలని, ఏమైనా చిన్నపాటి పొరపాట్లు ఉండే సరిదిద్ది వారికి సహకరించాలని కోరారు.

# విద్యతోనే సమాజ పురోభివృద్ధి

- సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలి
- సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యతోనే సమాజ పురోభి వృద్ధి సాధిస్తుందని అందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా ఎదగాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. పూలే యువజన సంఘం ఓ.బి.సి పిఎఫ్ ఆధ్వర్యంలో సహారాస్టేట్స్‌లో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం, గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, కోశాధికారి ఆవంచ మురళి, చామకూర రాజు, శ్రీధర్, స్వామి, అశోక్, ఉపేంద్రయాదవ్, కె.వి.గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. భారత దేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకొని సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా సమాజాన్ని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జగన్నాదం ఆకాంక్షించారు. జాతి నేతల స్ఫూర్తితో మంచిసమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## కెపిహెచ్‌బి కాలనీలో ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ ఆదేశానుసారం కేపిహెచ్ బి కాలనీ శ్రీ వెంకటేశ్వర బస్తి ఆధ్వర్యంలో బుధవారం 3వ ఫేస్ ఎల్ఐసి ఫ్లాట్స్ ఒకటో నెంబర్ దగ్గర నుంచి 46 నెంబర్ వరకు ప్రతి ఇంటికి వెళ్ళి అక్షితలను పంపిణీ చేశారు. అయోధ్యలో భగవాన్ శ్రీ రాముడి భవ్య మందిర నిర్మాణానికి సమస్త సమాజం నుండి సాత్విక భావనతో విరాళాల సేకరణలో భాగంగా 2021న నిధుల నీకరణలో భాగంగా కులమతాలకు అతీతంగా విరాళాల సేకరన చేశారు. దాన్లో భాగంగా కెపిహెచ్బి కాలనీలో హిందూ సోదరుడు కొల్లా శంకర్ , ముస్లిం సోదరుడు షేక్ సత్తార్ క్రిస్టియన్ సోదరులు వినోద్ కుమార్ హెన్రీ నుంచి నిధులు సేకరణ చేశారు. ట్రస్ట్ ఆదేశానుసారం అక్షితల వితరణ సందర్భంగా ముందుగా హిందూ , ముస్లిం ,క్రిస్టియన్ ,సోదరులకు అక్షతలు ఇచ్చి వారిని శాలువాతో సన్మానించి అక్షితల వితరణ కార్యక్రమమును ప్రారంభించారు.ప్రజలు ఎంతో ఆనందంతో అక్షితలను తీసుకుంటూ ఇంతటి మహాభాగ్యాన్ని అందించిన ట్రస్టు సభ్యులకు మా యొక్క ధన్యవాదాలు తెలియజేశారు, మాకు ఇంటికి తీసుకొచ్చి ఇవ్వటం మహాద్భుతం అని అన్నారు, మాకు అందజేసినటువంటి ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలేని కేంద్రం గుర్తించాలి

### రాయ బండి పార్టీ కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :భారతదేశ మొట్టమొదటి మహిళా పంతులమ్మగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించాలని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి, పార్టీ సలహాదారులు కామేష్ రావు లు డిమాండ్ చేశారు. బుధవారం సావిత్రిబాయి వూలే 193వ జయంతి వేడుకలను కొత్తపేటలోని వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి వూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాండురంగచారి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా సంఘసంస్కరణి,దేశవు మొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి వూలే సంఘంలో నిలిచారని అన్నారు. పీడిత , దళిత వర్గాల విద్యాభివృాఎద్ధికి చేసిన కృాఎషినీ కొనియాడారు యుక్త వయసులోనే సమాజ శ్రేయస్సు ను దృాఎష్టిలో పెట్టుకొని అణగారిన వర్గాల బాలికలకు పాఠశాలలు పెట్టి, ఎన్ని ఆటంకాలు సృాఎష్టించిన వాటిన అధిగమించి గొప్ప మాతృాఎమూర్తి అని కొనియాడా రు. మూడ విశ్వాసాలు ఆచరించనంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాదని గుర్తించి, క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రిబాయి వూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృాఎవతారగా వెలుగుతూనే ఉంటుందన్నారు.కామేశ్వర రావు మాట్లాడుతూ నిరక్షరాస్యను రూవుమాపి సంవూర్ణ అక్షరాస్యతను సాధించాలనే లక్ష్యంతో దేశంలో ప్రశ్నించే తత్వం రావాలంటే విద్యనే ప్రధానమైన ఆయుధమని ఆమె గుర్తించారన్నారు.

నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందించాలనే దృాఎక్పథంతో సావిత్రిబాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి విద్యా బోధనకు అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు.సాంఘిక దురాచారాల నిర్మూల కోసం బెదరకుండా ఆమె శౌర్యాన్ని ప్రదర్శించే వారనీ గుర్తు చేశారు. ప్రజలందరూ ఆమె ఆశయాలను కొనసాగించిన ప్పుడే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలోఎస్వి. రాములు,కొప్పు యాదయ్య, మోత్కూరు మల్లాచారి,మట్టొజు స్వామి, అన్నదాన భాస్కర్,వెంకట్రెడ్డి,అనురాధ, కళ,అశ్విని,శ్రీలత, కీర్తి,కృాఎష్ణమాచారి,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆఫీసర్స్ కాలనీ కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి బుధవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలోనెలకొన సమస్యలను కార్పోరేటర్‌కు వివరించి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ కాలనీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు వెంకటేష్, పవిత్ర, ప్రధాన కార్యదర్శి మహేష్‌గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రాముని జీవితమే మానవాళికి ఆదర్శం

- శ్రీ రాముని మందిరమే స్వాభిమాన సంకేతం
- నేడు వనస్థలిలో శ్రీ రామ స్పర్శ అక్షింతల పంపిణీ
- హిందూత్వ వాది తడకమళ్ల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్నో సంవత్సరాల పోరాటం లక్షల మంది బలిదానం తర్వాత జనవరి 22 న అయోధ్య నగరంలో రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా అయోధ్య దేవాలయం నుంచి స్పర్శ అక్షంతలు మనందరికి చేరవేయడం జరుగుతుందని అదృష్టంగా భావించి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో కాలనీల వాసులు పాల్గొనాలని హిందుత్వ వాది, ఆర్య వైశ్య సంఘం నాయకులు తడకమళ్ల రవికుమార్ తెలిపారు. శ్రీ రామ స్పర్శ అక్షింతకు గురువారం ఉదయం 9 గంటలకు వనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గడపగడపకు వెళ్లి స్వామి వారి అక్షింతల అందజేత కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గని ఆ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని రవికుమార్ తెలిపారు.



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఆధ్వర్యంలో కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం ఆయనను కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన రితికకు సన్మానం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఖేలో ఇండియాలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి మహిళల హాకీ నేషనల్ ఛాంపియన్షిప్ కు కెప్టెన్ గా వ్యవహరిస్తున్న రితిక పాండేను అరోరా కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానిం చింది. కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రదోష్ చంద్ర పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఆమెను సన్మానించారు. తమ కాలేజీలో విద్యను అభ్యసిస్తూ జాతీయ స్థాయి పోటీలకు సారథ్యం వహించడం తమకెంతో గర్వకారణంగా ఉందని కాలేజీ అధ్యాపకులు దీపిక విజయశ్రీయులు అన్నారు.

## 2023 ఉత్తమ సేవా పతకం అందుకున్న ఇన్‌స్పెక్టర్ మధును అభినందించిన జాయింట్ సీపీ సత్యనారాయణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పోలీసు సేవా పథకం 2023ను సిటీ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్న ఇన్స్పెక్టర్ మధు. ఈ పథకాలను ఏటా తమ సర్వీసులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పోలీస్ ఉద్యోగులకు పోలీస్ శాఖ అందించనున్నది. రిజర్వ్ ఇన్స్పెక్టర్ కన్నం మధుకు సేవా పథకం బహుకరించిన జాయింట్ సీపీ ఈ సందర్భంగా అభినందించారు.

## బీసీల సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి ఉత్తమ్



అంబర్ పేట, మేజర్ న్యూస్ ః బీసీ ల సమస్య లను పరిష్క రిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధ వారం తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందర్ . ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేశారు డాక్టర్ సాయి చేతన్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠా గోపాల్ ని నూతన సంవత్సర సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ మరియు ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా సెల్ ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, ఎం.వి జనార్దన్ తదితరులు.ముషీరాబాద్ మేజర్ న్యూస్



మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా వారు కాలనీ అభివృాఎద్ధి విషయమై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, ముత్యం వెంకన్న గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృాఎష్ణ, శశికళ మరియు కార్యవర్గం మరియు బీఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :

## ప్రజల శ్రేయస్సు కోసం ప్రజా పాలన కార్యక్రమం

### ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసం కలిగే విధంగా కార్యకర్తలపై ఉంది : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసే ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. బుధవారం బాలానగర్ ఫతేనగర్లలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫతేనగర్ లో స్థానిక నాయకులు సమస్యలపై వివరించారు. ఇంజనీరింగ్ అధికారి వ్యవహార శైలి బాగోలేదని స్థానికులు బండి రమేష్ దృాఎష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఏఈ పవన్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తీర్చుడానికి పార్టీలకు అతీతంగా అధికారులు పనిచేయాలి తప్ప ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి కాదని దుయ్యబట్టారు. ఫతేనగర్ లో దరఖాస్తులు ఇప్పటివరకు ప్రజల నుంచి ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల రమేష్ ,వుప్ప రెడ్డి, సతీష్ రెడ్డి ,కొప్పి శెట్టి దినేష్ కుమార్, గూడెవు నాగరాజు, బాకీ , సునీల్ యాదవ్ ,నలిని కాంత్, రాజేష్ గౌడ్, మధు ,అనిల్ ,అమీద్, మహేందర్, సలీం, రాజు పటేల్

### జగదీశ్వర్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యకల్పన గౌడ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ను నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన గౌడ్ లు వివేకానంద నగర్ డివిజన్ నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గాంధీ సుబ్బారావు, మురళీకృాఎష్ణ, పల్నాటి అశోక్, గణేష్ గౌడ్, జితేందర్, శ్యాఎతి గౌడ్,పోతురాజు, నాగరాజు, దయాకర్ రెడ్డి, బొట్టు శ్రీను, విష్ణుమూర్తి, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నరు.

## డిఎంఈ డా.త్రివేణి-అకాడమి డిఎంఈ డా. శివరామ్‌లను సత్కరించిన డా. బి. నాగేందర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃవైద్య ఆరోగ్య శాఖలో డి.ఎం.ఈ.గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా. బి.త్రివేణి,అకాడమి డి.ఎం.ఈ.గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా.శివరామ్‌లు ఉస్మానియా ఆసుపత్రిలో నూతనంగా రెన్నోవేషన్ చేసిన ఓ.పి. క్లినిక్,గ్యాస్ట్రో ఎంటారాలాజీ,నెఫ్రోలాజీ విభాగాలను ప్రారంభించిన నేపథ్యంలో ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. నాగేందర్ ప్రత్యేకంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. బి.నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ఎరుకల సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర పంచాయతీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ సీతక్కాను రాష్ట్ర ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెంబసారం కృష్ణ,ప్రధాన కార్యదర్శి కురకుల కృష్ణ,సలహాదారులు చంద్రయ్య,కుతాడి నర్సింహ,ఉపాధ్యక్షులు డి. కృష్ణ,కుతాడి రవి,కార్యదర్శి బాబురావు,ప్రేమ్‌కుమార్,భుజంగం,ముత్యాల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,ఏరుకల సంఘం కులస్థులు ఏదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన ప్రత్యేక వినతిపత్రంను రాష్ట్ర మంత్రి సీతక్కకు అందజేశారు. అందుకు ఆమె స్పందించి,ఏరుకల కులస్థులు ఏదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో తనవంతు సహకారం అందజేస్తానని తగిన హామీ ఇచ్చారు.

## పబ్లిక్‌గా మారనున్న హెచ్‌ఆర్‌హెచ్ తదుపరి సేవలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: హెచ్‌ఆర్హెచ్ నెక్ట్స సర్వీసెస్ లిమిటెడ్, ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ)తో ఇటీవల పబ్లిక్ మార్కెట్లోకి ప్రవేశించిన బిపిఓ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న సంస్థను నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) ఓపెనింగ్ బెల్ వేడుకలో నమోదు చేసింది. నేడు.హెచ్‌ఆర్హెచ్ నెక్ట్స సర్వీసెస్ లిమిటెడ్కి చెందిన ప్రముఖులు, ఇతర విశిష్ట అతిథులు హాజరైన దీపం వెలిగించే కార్యక్రమంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం మెర్క్యూర్ హైదరాబాద్ ఎన్ఎస్ఇ లో జరిగింది. ఎన్ఎస్ఇ ప్రతినిధులు సెంథిల్మురుగన్ ఆర్ఎన్ అభిషేక్ లిస్టింగ్ సర్టిఫికేట్ను హెచ్‌ఆర్హెచ్ నెక్ట్స సర్వీసెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అంకిత్ షాకు అందించడంతో పెట్టుబడిదారులు మరియు వాటాదారులు ఈ మైలురాయిని చూశారు. ఓపెనింగ్ బెల్ ఈవెంట్లో ఫిన్షోర్ మేనేజ్మెంట్ సర్వీసెస్ నుండి బ్రల్మ్ ఎస్ రామకృాఎష్ణ అయ్యంగార్ కూడా పాల్గొన్నారు. మేము ఈరోజు ఐపీవో బెల్ మోగిస్తున్నప్పుడు, ఇది మా భాగస్వామ్య విజయాలు మరియు మన కోసం ఎదురుచూస్తున్న ఉత్తేజకరమైన అవకాశాలకు చిహ్నంగా ప్రతిధ్వనించనివ్వండి అని అంకిత్ షా సభను ఉద్దేశించి ప్రసంగించారు.

## శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్‌లో మూడో రోజుకూడ శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన యజ్ఞం కార్యక్రమంకు విశేషస్పందన





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదినుంచి జనవరి,7వ తేదివరకు కొనసాగే “అమృత్ మహోత్సవ్ - శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞం” రెండో రోజు ప్రవచనాల బోధన కార్యక్రమంలో భాగంగా బుధవారం రాధే కృష్ణ-రాధే కృష్ణ....రాధే రాధే....అనే నామస్మరణతో ఈ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా మఠం ప్రాంగణంలో మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్‌గారి ప్రియ శిష్యులు బాల్‌యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ చేత శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞం కార్యక్రమం మధ్యాహ్నం 3.00 గంటలనుంచి సాయంత్రం వరకు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాల్‌యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ వరాహ అవతార్ కపిల్ ఉపాఖ్యాయాన్,ధృవ్ చరిత్ర వృత్తాంతం కథ మహాత్యం ప్రవచనాల గురించి భక్తులందరికి ఎంతో భక్తితో వివరించి,వారిని భక్తి,అధ్యాత్మికంలోకి మునిగేవిధంగా వివరించారు. ఈ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞంలో మహిళలు ఎంతో భక్తిలో మునిగిపోయి,ఆనందోత్సవంతో నృత్యంచేసి,భక్తిలో మునిగిపోయారు. ఈ ఈ జ్ఞాన మహాయజ్ఞం కార్యక్రమంకు విచ్చేసిన భక్తులు శ్రీమద్ భాగవత్ కథను ఎంతో శ్రద్ధగా,భక్తితో తిలకించి,తమ జన్మను ధన్యం చేసుకున్నారు. అనంతరం భక్తులందరికి ప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిల ను బుధవారం హెచ్ బి కాలనీ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరశుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా వారు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కాలనీ అభివృాఎద్ధికి సంబందించి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు కృాఎష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి, కోశాధికారి జి. రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శులు మూర్తి, ప్రచార కార్యదర్శి బి. శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, కార్యవర్గసభ్యులు మరియు స్థానిక నాయకులు కామేశ్వర రావు, రాజేశ్వర రావు, సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :

# బిసిలకు ఆరు మంత్రి పదవులు ఇవ్వాలి

- కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- ఓబిసి మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలి
- సావిత్రిభాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో బిసిలకు ఆరు మంత్రి పదవులు ఇవ్వాలని ప్రజా పార్టీ రాష్ట్ర అద్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం యశోదరనగర్ కాలనీలోని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిభాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళలకు చదువు చెప్పి, ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుచేసిన గొప్ప మహనీయురాలని కొనియాడారు. మహిళ అభ్యున్నతి కోసం సావిత్రిభాయి పూలే నిరంతరం కృషి చేశారన్నారు. సమాజ మార్పు విద్యతోనే సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఓబిసి మహిళలకు ప్రత్యేక కోటా కెటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్, విద్యార్ధి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంజియాదవ్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికార,సిబ్బందికి నూతన సంవత్సర శుభకాంక్షలతోపాటు ఆందరు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్‌కు విచ్చేసిన వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రత్యేకంగా జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టినికల్సి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టరు అధికార,సిబ్బంది నుద్దేశించి మాట్లాడుతూ 2023వ సంవత్సరం కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి,నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి అందేలా చూడవల్సిన బాధ్యత మనందరిమీద ఉందన్నారు. ఏన్నికల నిర్వహణలో ప్రభుత్వ పథకాల అమలులో మీరందరు సమయంను చూసుకోకుండా కష్టపడి పని చేశారని,ఏలాంటి తప్పులు లేకుండా విధులు నిర్వహించినందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజావాణి,ప్రజా పాలన కార్యక్రమాలు రోటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారని,ప్రభుత్వ ప్రాముఖ్యత పథకాల అమలుకై స్పెషల్ ఆఫీసర్లతో సహకరిస్తూ అన్ని నియోజకవర్గాల్లో పకడ్బందిగా మహాలక్ష్మి పథకం,మిగిలిన పథకాలను ప్రారంభించామని ఇదే స్ఫూర్తితో 2024 సంవత్సరంలో ఇంకా బాగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు హైదరాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలపాలని, 100శాతం సీన్సియర్‌గా మనకు అప్పగించిన పనిని చేసినప్పుడే,మనకు పనిలో తగిన తృప్తి లభిస్తుందని జిల్లా కలెక్టరు తెలిపారు.

# హిందీ ప్రచార సభ సభ్యులపై చేసిన ఆరోపణలు అవాస్తవం

## ప్రచార సభ ఉద్యోగుల సంఘం స్పష్టీకరణ



హిమాయత్ నగర్ ,.మేజర్ న్యూస్ : పూర్వ ఉద్యోగుల పేరిట హిందీ ప్రచార సభ హైదరాబాద్ సంస్థ సభ్యులపై చేసిన ఆరోపణలు అవాస్తమని హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఉద్యోగుల సంఘం స్పష్టం చేసింది. హిందీ ప్రచార సభ సంస్థ భవిష్యత్ ను అంధకారంలోకి తీసుకెళ్లే విధంగా దురుద్దేశ్యంతో ఆరోపణలు చేయడం తగదని, సంస్థకు పూర్తిగా నష్టం చేసే చర్యలు విడనాడాలని తెలియచేసింది. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హిందీ ప్రచార సభ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నామ్ దేవ్ వాగ్మోడే, కార్యదర్శి శివలింగం గౌడ్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మాట్లాడారు. సంస్థ విస్తరణలో భాగంగా రాజేంద్ర ప్రసాద్ కపూర్ ను మూడేళ్ల క్రితం బదిలీ చేస్తే అక్కడ విధుల్లో చేరలేదని గుర్తు చేశారు. మహేష్ సింగ్, నమ్రత లు ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ ఉద్యోగులని, రాష్ట్ర విభజన తర్వాత అనంతపురం కు సంస్థ కార్యాలయం అక్కడకు వెళ్లిందని, సంస్థ తరలివెళ్లిన వీళ్ళు మాత్రం అక్కడకు వెళ్ళలేదని చెప్పారు. లక్షల మంది ఉపాధ్యాయులను తయారు చేసిన ఘనత హిందీ ప్రచార సభకు ఉందని, వందల మంది జీవితాలు సంస్థపై ఆధారపడి ఉన్నాయని, వీటిని మర్చిపోయి బాధ్యతారహితంగా సంస్టపై, సభ్యులపై ఆరోపణలు చేసి సంస్థ ప్రతిష్టను దిగజార్చడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్ కార్యకలాపాలు, సంస్థ సభ్యులపై తప్పుడు ప్రచారం చేసి అగౌరవపరిచిన రాజేంద్ర ప్రసాద్ కపూర్, నరేందర్, మహేష్ సింగ్, నమ్రతలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్ లో ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం నేతలు భానుదాస్ పూజారి, మాయా పాండే, జీఆర్ నర్సింగ్, ప్రతిభ, వినోద్ కుమార్ రెడ్డి, సునీత, అరుణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోత్స్న శివారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎస్‌యుఐ సభ్యులు

కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ఎన్ఎస్యుఐ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాకేష్ ముదిరాజ్ బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివారెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ కార్యదర్శి పృథ్వీరాజ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి సాయి అవినాష్, కార్యదర్శి దార రవి కిరణ్, ముఖ్య నాయకులు సాయి టింకు, సందీప్ వినీత్, ఆకాష్, బాబి తదితర నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# సావిత్రీబాయ్ పూలేకు ఘన నివాళి



హయత్ నగర్ మేజర్ న్యూస్: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని చిత్రసీమ కాలనీ, సహార రోడ్డు మార్గంలో ఉన్న ఆమె విగ్రహానికి జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్ర అన్ని వర్గాల అభ్యున్నతికి కృాషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆ రోజుల్లో ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని, మొదటగా పాఠశాలను ప్రారంభించిన సంఘ సంస్కర్త అదే విధంగా కుల వ్యవస్థ నిర్మూలనకు కృాషి చేసి సామాజిక భాద్యతను విశ్వసించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీ ప్రసన్న గౌడ్, మెరిగె శ్రీధర్, స్వామి, మధుసూదన్ రావు, పిడికిలి రాజు, సురేష్, మేడిగ రజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంపూర్ణ దైవానుగ్రహం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరికీ సంపూర్ణ దైవానుగ్రహం లభించాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కోరారు. కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి బుధవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈనెల 6న హైదర్ నగర్ శ్రీనివాస కాలనీ లో 27 అడుగుల భారీ ఆంజనేయస్వామి విగ్రహా ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధులుగా హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది.

# మహిళల చదువు,అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే

## సత్య ప్రసాద్, జిల్లా కార్యదర్శి



కాప్రా,మేజర్‌న్యూస్ : సావిత్రిభాయి పూలే 193వ జయంతిని ఏఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా పేరు గడించారన్నారు. సావిత్రిబాయి పూలే గారు 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్ర రాష్టం సతారా గ్రామం లో జన్మించారన్నారు.సంఘసంస్కర్త అయిన జ్యోతిరావు పూలేను వివాహం చేసుకొని తన భర్త సహాయంతో చదువుకొని ఎంతో మంది మహిళలకు చదువు నేర్పిన ఘనత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, సతీసహగమనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారన్నారు. మగవారికి మాత్రమే చదువుకునే పరిస్థితులలో నుండి ఆడవారు కూడా చదువుకునే స్థితికి తీసుకొచ్చిన మహా గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేతలు భరత్,రవి, విజయ్, కిరణ్, నర్సింహా, మధురిమ, కీర్తన్, రవళి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం

**-రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు ,సంక్షేమం విస్తరణ.. -తన నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు -సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు ఛైర్మన్, ఎండీగా తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించుకోవడంతోన్పాటు థర్మల్, సోలార్ విద్యుత్ ను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నామని, అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకోనున్నామని బలరామ్ తెలిపారు.సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల అభివృద్ధి ని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తృతపరచనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీ లను భర్తీ చేస్తామన్నారు. సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు,ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

బలరామ్ కు అభినందనల వెల్లువ...


బుధవారం సింగరేణి భవన్ లో ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరామ్ కు అభినందలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ డైరెక్టర్(ఫైనాన్స్, పర్సనల్ ) పవిత్రన్ కుమార్, ఐఆర్ఎస్, ఉత్తర్రపదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి శ్రీ శ్రీనివాస్,సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ ఛైర్మన్ కోలిండియా డైరెక్టర్ టెక్నికల్ బి.వీరారెడ్డి,సింగరేణి డైరెక్టర్లు ఎన్.వి.కె.శ్రీనివాస్(ఆపరేషన్స్),జి.వెంకటేశ్వరరెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఈడీ(కోల్ మూమెంట్) ల జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీఎం సేఫ్టీ గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.వి.రాజశేఖరరావు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు అభినందలు తెలియజేశారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలు జరిపిన భారత జాతీయ మహిళా సమాఖ్య



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్ లో బుధవారం భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమకారిణి సావిత్రిభాయి వూలే 193వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఉస్తెల సృజన, నేదునూరి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం సదాలక్ష్మి, కార్యదర్శి ముడువు నళిని, సహాయ కార్యదర్శి లతా దేవి, నేతలు జంగిడి లక్ష్మి, అమీనా తదితరులు సావిత్రిభాయి వూలే చిత్రపటానికి వూలమాలలు వేసి ఘన నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ సావిత్రిభాయి వూలే అట్టడుగు కులాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఆమె సహకారం హేతుబద్ధత, సత్యం, సమానత్వం మరియు మానవత్వం వంటి మానవ కారణాల చుట్టూ తిరుగుతుందని పేర్కొన్నారు. మహిళా హక్కుల కార్యకర్తగా, మహిళలకు విద్య అందించి వారి సాధికారతకు కృషి చేసిన సావిత్రీబాయి వూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పశ్య పద్మ కోరారు. ఉస్తెల సృజన మాట్లాడుతూ సావిత్రీబాయి వూలే సామాజికంగా అణగారిన వర్గాల మహిళల పరిస్థితులలో మార్పులు తీసుకురావడానికి విద్యను ఒక సాధనంగా భావించారని, విద్యను ప్రోత్సహించడం వల్లనే మహిళలకు సాధికారత లభించిందని గుర్తు చేసారు. నేదునూరి జ్యోతి మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో భారతదేశంలో మహిళల హక్కుల కోసం పోరాడడంలో సావిత్రీబాయి వూలే ముఖ్యమైన పాత్ర పోషించారని తెలిపారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప నాయకి అని తెలిపారు.

## సిపిఆర్ ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : బంజారా హిల్స్ పోలీసులు





బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : సి పి ఆర్ ప్రథమ చికిత్సలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బంజారా హిల్స్ పోలీ సులు పిలువునిచ్చారు. ఈ మేరకు బుధవారం కాసు బ్రహ్మానందరెడ్డి పార్క్ లో బంజారాహిల్స్ పోలీసుల ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్ వారు నిర్వహించిన ప్రథమ చికిత్సల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారాహిల్స్ ఏసిపి, ఇన్స్పెక్టర్ సతీష్ లు పాల్గొని మాట్లాడారు.. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. సి పి ఆర్ ప్రథమ చికిత్స పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా అత్యవసర సమయంలో ఒక మనిషి ప్రాణాన్ని కాపాడవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు, కేర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆహుతులను అలరించిన శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిదిలోని శ్రీనివాసపురంకాలనీ సంక్షేమ సంఘం వారి సహకారంతో స్థానిక గ్రంథాలయ భవన ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం ప్రవచన సప్తాహం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో వేద పండితులు వేముల రాజేశ్వర్రావు, సిహెచ్విఆర్కె మూర్తి, బి. వెంకటేశం, ఎన్. రాజేందర్, ఎమ్. గోవర్ధన్, సుగ్గున శ్రీ రాములు, శ్రీనివాసపురం కాలనీ మహిళా భక్తులు విజయదుర్గా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రవచన కర్త ఎస్. రామ చంద్రమూర్తిని శాలువాతో సత్కరించారు. వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రవచన కార్యక్రమం జనరంజకంగా సాగిందని కార్యక్రమ నిర్వాహకులు మూర్తి తెలిపారు.

## రాష్ట్ర మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ దాడిగా సందీప్ రాజ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నూతన సంవత్సరం పురస్కరిం చుకొని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు సెక్రటేరియట్లో శుభాకాంక్షలు తెలిపిన సికింద్రాబాద్ కు చెందిన రాష్ట్ర టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ దాడిగా సందీప్ రాజ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర మాజీ సేవాదళ్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్యం, సికింద్రాబాద్ సేవాదళ్చైర్మన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2250 రోజులకు చేరిన పేదలకు అల్పాహారం వితరణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మాగ్నెట్స్ ఇన్ఫ్రా అండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పేదలకు ప్రతి రోజు బ్రేక్ ఫాస్ట్ వితరణ సేవ నేటితో 2250 రోజులు పూర్తి చేసుకుంది. గత ఆరు సంవత్సరాల నుంచి నిరవధికంగా ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 8.30 గంటల మధ్యలో నిలోఫర్ ఆసుపత్రి వద్ద పేదలకు బ్రేక్ ఫాస్ట్ ఉచిత వితరణ ఉంటుంది అని ఆ సంస్థ చైర్మన్ మోహ్హామ్మెద్ అబ్దుల్ సుభాన్ తెలిపారు. చలికాలం దృష్టిలో ఉంచుకొని పేదలకు దుప్పట్లు సైతం ఉచితంగా పంపిణీ చేశామన్నారు. అనంతరం ఆ సంస్థ జనరల్ మేనేజర్ ఎస్.శ్రీకాంత్ మాట్లాడుతూ .....తమ ఈ కార్యక్రమం ఆరు సంవత్సరాలు గా ఒక్క రోజు తప్పకుండా , నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. కరోనా టైం లో సైతం తాము నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించామని అన్నారు.

## హాస్యనటుడు బ్రహ్మానందంకు లైఫ్‌టైమ్ అచీవ్ మెంట్ అవార్డు ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతిమేజర్‌న్యూస్ : రాగసప్తస్వరం సంస్థ –వీఎస్ రాజ్యలక్ష్మి వ్యవస్థాపక అధ్యక్షులు,కే.అహల్య ప్రధానకార్యదర్శి సుజాత వింజమూరి ఆధ్వర్యంలో ప్రముఖ హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందానికి ఘనసన్మానం జరిగింది.లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేసారు.సంస్థ 35వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాట్యగురువు కళారత్న సుజాత వింజమూరి (యూఎస్‌ఏ)ఆధ్వర్యంలో కృష్ణవేణి నృత్యరూపకాన్ని రవీంద్రభారతిలో ప్రదర్శించారు.ఎం.ధక్షిణామూర్తి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు ,ఎల్మాన్ ఒకెన్,కనుమూరి రఘు రామకృష్ణరాజు ఎంపీ, సినీనటుడు మురళీమోహన్,డా.ఆసిఫ్ ఇక్బాల్‌లు అతిథులుగా హాజరయ్యారు. హాస్యనటుడు బ్రహ్మానందం ప్రతిభ, వ్యక్తిత్వంలను వక్తలు ప్రశంసించారు.



సినీ నటుడు బ్రహ్మానందం ను సత్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**



మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ నోమా కళ్యాణ మండపం నుండి రైల్వే ట్రాక్ వరకు బాక్స్ డ్రైన్ వెడల్పు పనుల నిమిత్తం రైల్వే అధికారుల వినతి మేరకు బుధవారం జీహెచ్‌ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రాస్, జోనల్ కమిషనర్ పంకజ, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు పరిశీలించారు. . ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్, రోనాల్డ్ రాస్ బ్యాఎందాన్ని మల్లాపూర్ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో సహకారం అందించాలని కోరారు. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు సంబందించిన లెటర్స్ అన్ని జోనల్ కమిషనర్ గారికి ఎస్ఈ గారికి అందించామని ఈ విషయంలో సహకారం అందిస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, సీఈ ప్రాజెక్ట్స్ దేవానంద్, ఎస్ఈ ప్రాజెక్ట్స్ రమేష్, ఎస్ఈ మెయింటేనెన్స్ అశోక్ రెడ్డి, ఈఈ ప్రాజెక్ట్స్, ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇనస్పెక్టర్ చారి తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 03):

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సావిత్రిబాయి జయంతి పురస్కరించుకొని బుధవారం కాళోజి మానవ హక్కుల క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గూడూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ గారూ మాట్లాడుతూ.. మూఢ నమ్మకాలకు, అస్పృశ్యత నివారణకి, నిమ్న జాతి అభ్యున్నతి కోసం సావిత్రి బాయి కృషి అనిర్వచనీయమైనదని కొనియాడారు. ఈ రోజు మహిళలు చదువు కొంటున్నారంటే సావిత్రి బాయి కృషియేనని వివరించారు. బాలికల కోసం ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయు రాలని, నేటి బాల బాలికలు కూడా ఆమె మార్గంలో నడిచి ఈ సమాజానికి సేవ చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎండి.అయూబ్, గైడ్ టీచర్ ఎండి.బషీర్, మహిళా ఉపాధ్యాయురాలు మృణాళిని, ఓంకారం క్లబ్ ప్రెసిడెంట్ వైష్ణవి, ఎనిమిదవ తరగతి సెక్రెటరీ శ్రీమంత్, పదవ తరగతి అజీజ్, వర్షణి, భాను శ్రీ, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అని – కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేద వర్గాలకి అట్టడుగు స్థాయి వర్గాలకి కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు చేరే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సిద్ధంగా ఉండాలని అన్నారు.

## శ్రీ రామజన్మ భూమి తీర్థ క్షేత్ర అయోధ్య మొదటి పూజిత అక్షతల పంపిణీ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: బుధవారం విజయపురి కాలనీ ఫేస్ 1 లోఅయోధ్య రాముని మొదటి పూజిత అక్షింతల ఊరేగింపు, పంపిణి చేశారు. గడపగడపకి రాములవారి అక్షంతల్ని అందజేయడం జరిగింది. ఈ అక్షింతలు పూజ గదిలో ఉంచి 22 జనవరి 12గంటలకు అయోధ్య లో ప్రధాని మోడీ స్వ హస్తాలతో ప్రతిష్ట కార్యక్రమం టీవీ లో లైవ్ చూసి ఇంట్లో పెద్దలుచే ఆశీర్వచనం తీసుకొని, సాయంత్రం 5దీపాలు వెలిగించి పండుగలా నిర్వహించుకోవాలి.సర్వే జనః సుఖినోభవంతు లోకా సమస్తా సుఖినోభవంతు

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో న్యాయవాది కమలాకర్ జన్మదిన వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం 125 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మేడ్చల్ జిల్లా ప్రభుత్వ న్యాయవాది కమలాకర్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద న్యాయవాది కమలాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల శేషగిరి, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, నిజాంపేట్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, తెల్లా వినోద్, అబ్దుల్ ఖాదర్, ఆంజనేయులు, చౌదరి, బాబీ, చిన్న చౌదరి, అర్వ సాయి, జగద్గిరిగుట్ట డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా గౌడ్, సీనియర్ నాయకులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో పూలేకు ఘన నివాళి



హయత్ నగర్ మేజర్ న్యూస్: సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకుని హయత్ నగర్ మండల పరిధిలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికిభారత కమ్యూనిస్ట్ పార్టీ సి.పి.ఐ ఎల్. బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి , శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శులు రమావత్, సక్రు, శ్రీదేవి, అరుణ, ఎల్.సుజాత, రాధ, ఆదిలక్ష్మి, శ్రీకాంత్ , సౌజన్య రాములు, వెంకట్, సుహాసిని, రవి, మంగయ్యతదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



హయత్ నగర్ మేజర్ న్యూస్: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ లో సావిత్రిబాయి పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎల్. బి నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని, వారి సేవలు ఎన్నటికీ మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ, శ్యామల్ రెడ్డి, విఠల్ రెడ్డి, చంద్రశేఖర్, బుంగ్గ రాజు, వెంకటేష్, చర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంతింటికి అయోధ్య శ్రీ రామజన్మభూమి యొక్క అక్షింతల వితరణ

**- జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



హయత్ నగర్ మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్, భవానీ నగర్ కాలనీలో అయోధ్య శ్రీ రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ వారు అందించిన ప్రతి ఇంటికి శ్రీరాముడి యొక్క అక్షింతల వితరణ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృహత్తరమైన అయోధ్య శ్రీ రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ వారు అక్షింతల వితరణ కార్యక్రమం ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రణాళిక చేపట్టారని, అందులో భాగంగా ప్రతి రోజు కొన్ని కాలనీలు, బస్తీలను ఎంచుకొని అక్షింతల వితరణ చేయడం జరుగుతుందని, ఎవరైనా ఈ అక్షింతలు రాని వారు ఉంటే మాన్సూరాబాద్ కార్పొరేటర్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# అక్రమ అనుమతులు, నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

## మాజీ సర్పంచ్ జమ్మి నాగమణి దేవేందర్



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి, కొంపల్లి గ్రామాలు, గండిమైసమ్మ దుండిగల్ మండలం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలాలో అక్రమ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలైన డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్యలను కూడా నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ జమ్మి నాగమణి దేవేందర్ ఉప్పల్ రాజేష్ లు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దాన కిషోర్ కి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ మున్సిపాలిటీలో ఫాక్స్ సాగర్ ట్యాంక్ వద్ద దూలపల్లి ప్రాంతం ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ఏరియాలో ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, నివాస గృహాల సంఖ్య పెరుగుతున్నాయని అన్నారు. మున్సిపల్ అధికారులు జీ+2 నిర్మాణానికి మాత్రమే నివాస భవనాల నిర్మాణానికి అనుమతులు జారీ చేసినా అక్కడికక్కడే జీ+5 నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఫీల్డ్ సిబ్బంది కమలాకర్, ఇలేష్, జనార్ధన్ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టాలని భవన యజమానులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కొంపల్లి మున్సిపాలిటీలో చాలా భవనాలు అనుమతులకు వ్యతిరేకంగా ప్రతులు జతచేయబడ్డాయి వారు నేరుగా భవన యజమానుల నుండి లంచం డిమాండ్ చేస్తూ ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఈ విషయమై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కొంపల్లి మున్సిపాలిటీలో అక్రమ భవనాలను గుర్తించాలని, ఈ అధికార యంత్రాంగాన్ని సవినయంగా కోరుతున్నామని తెలిపారు.

# శ్రీ కృష్ణ నగర్‌లో ఇంటింటికి శ్రీ రామ స్వర్ణ అక్షింతల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మాయాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణనగర్‌లో బుధవారం కాలనీ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మాయాదవ్ ఆధ్వర్యంలో శ్రీ రామస్వర్ణ అక్షింతల పంపిణీ కార్యక్రమం జరిగింది. మొదట కాలనీలోని ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలనీలోని గడపగడపకు అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మాయాదవ్ మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణ నిర్మాణానికి ఆదర్శవంతమైన పాలన అందించిన అయోధ్య శ్రీ రామ జన్మభూమి ప్రారంభోత్సవం సందర్భంగా యజ్ఞ అక్షింతలు దేశ వ్యాప్తంగా ఇంటింటికి పంపిణీ చేయడం ప్రతి ఒక్కరు హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, వెంకటేష్, ఉపేందర్‌రెడ్డి, యాదగిరిరావు, కైలాష్, లింగం యాదవ్, సత్యం, కిషోర్, అశిష్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



హయత్ నగర్ మేజర్ న్యూస్: మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని పవనగిరి కాలనీ పేస్-3, సిరి హిల్స్ కాలనీ లింక్ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాంపులు, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లు తీసివేసి మంచి విశాలమైన రోడ్డు నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అలాగే కాలనీవాసులు అడిగిన నేతాజీ పార్క్ వరకు సీసీ రోడ్డు వేయిస్తానని తెలియజేశారు. శివం హిల్స్ నుంచి శ్రీకృష్ణ హిల్స్, శివగంగా కాలనీ, సిరి హిల్స్ లింకు రోడ్డులో డ్రైనేజీ పూర్తయిన వెంటనే సీసీ రోడ్డు ను వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరి హిల్స్ కాలనీ అధ్యక్షుడు రాగెట్టి రాజిరెడ్డి, బడుగు హరినాథ్, పొలగాని సంపత్ గౌడ్, కర్ణాకర్, పాతూరి శ్రీధర్ గౌడ్, రోహిత్ రెడ్డి, పారంద సాయి, కడారి యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం : కోలన్ వీరేందర్ రెడ్డి, జంధన్

నిజాంపేట్ మేజర్ న్యూస్ :వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం జరుగుతోందని, జనవరి 22న జరిగే బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం యావత్ హిందూసమాజానికి గొప్ప పర్వదినమని కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, జర్ది సాయినురాగ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జంధన్ పేర్కొన్నారు. బుధవారం 18వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను జర్ది సాయినురాగ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జంధన్, శంకర్రావు, కాలనీ సభ్యులు కలిసి అయోధ్యలో శ్రీరాముల వారికి పూజలు చేసిన అక్షింతలను ఇంటింటికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ జన్మభూమి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోట్లాది హిందువుల కల అని అన్నారు. శ్రీరామ అక్షింతలు నెత్తిపై చల్లుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవాలని అన్నారు. ప్రాణ ప్రతిష్ట జరిగిన రోజు రాత్ర ప్రతి ఇంటి ముందర 5 దీపాలను వెలిగించి పండుగ చేసుకోవాలని కోరారు.



# సమస్యలను పరిష్కరిస్తాం

## - కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్ మేజర్ న్యూస్: డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తామని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. బుధవారం మార్నింగ్ వాక్ లో కార్పొరేటర్ భాగంగా డివిజన్ లోని ఆర్టీసీ మజ్దూర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసుల సమస్యలు, కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత, స్ట్రీట్ లైట్స్, వివిధ సమస్యల పై వివరించగా కార్పొరేటర్ స్పందించి అధికారులతో సమీక్షించి పటిష్టమైన ప్రణాళికతో కాలనీ వాసుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సూర్య, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నర్సింహా రెడ్డి, అమల్, శ్రీధర్ రెడ్డి, సాయి, తిరుమలేష్, విజయ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణను వేగవంతం చేయాలి : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణను వేగవంతం చేయాలనీ, ప్రజా పాలన దరఖాస్తులలో నెలకొన్న సందేహాలను ప్రజలకు నివృత్తి చేయాలని కె.యం.ప్రతాప్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ -25, జిహెచ్ఎంసికి సంబంధించిన సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు (స్ఫా), దుండిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు నూతన సంవత్సరం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లను కలిసో నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసారు.

## ప్రజా పాలన కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుందని, జనం తాకిడితో ప్రజాపాలన కేంద్రాలు కిటకిటలాడుతున్నాయని మరోవైపు ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా చూసుకోవాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ వార్డ్ లో బాచుపల్లిలో హరితవనం కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ధరఖాస్తుదారులు అర్హులైన ప్రతీ ఒక్క సంక్షేమ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదేనన్నారు.